
మక్తల్‌టౌన్ : ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

దేవరకద్ర రూరల్ : కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

ధన్వాడలో ఓటు వేసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

జడ్చర్లటౌన్ : ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ లక్ష్మారెడ్డి


భూత్పూర్ : అన్నాసాగర్‌లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ఆల

# ఓటేసిన ప్రముఖులు

- ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

మక్తల్ టౌన్, మే 13 : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో సోమవారం పలువురు రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు నాయకులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటువేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**జడ్చర్లలో..**

జడ్చర్లటౌన్, మే 13: జడ్చర్లలోని సెయింట్ ఆగ్నేస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తన కోడలు రోష్ణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటు అనేది చాలా ప్రాముఖ్యమైందని, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సినవసరం ఉందన్నారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, మే 13 : మండలంలోని అన్నాసాగర్‌లోని 20వ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కు టుంబ సభ్యులతో కలిసి క్యూలాన్‌లో నిలబడి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

**మరికల్‌లో..**

మరికల్, మే 13 : లోక్ సభ ఎన్నికల్లో మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లో పలువురు ప్రముఖులు ఓటు వేశారు. పెద్దచింతకుంటలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, తీలేరులో నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మరికల్‌లో పేట జెడ్పీవైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి ఓటు వేశారు. కాగా పోలింగ్ సరళిని కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి డీకే అరుణ మండలంలో పరిశీలించారు.

కోస్గి : మీర్జాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

మక్తల్ టౌన్ : ఓటు హక్కు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

సిరా గుర్తు చూపిస్తున్న మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థులు డీ.కే.అరుణ, వంశీచంద్‌రెడ్డి

**మక్తల్‌లో..**

మక్తల్ టౌన్, మే 13 : మక్తల్ మున్సిపాలిలోని 164వ పోలిం గ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి చిట్టెం సుచరిత రెడ్డి, కుమారులు చిట్టెం చాణిక్యరెడ్డి, చిట్టెం పృథ్విశ్ రెడ్డి త మ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితోపాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ గౌడ్, పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు, నాయకులు అన్వర్ హుస్సేన్, ఈశ్వర్‌యాదవ్, శివారెడ్డి, రాజు ఉన్నారు.

**చిన్నచింతకుంటలో..**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 13 : చింతకుంట మండలం దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటేసిన నారాయణపేట ఎమ్మెల్యే**

ధన్వాడ, మే 13: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి వస్తుందన్నారు.

# పోలింగ్ సరళి పరిశీలన

మక్తల్ టౌన్ : కృష్ణ మండలం చేగుంటలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ అభ్యర్థి మన్నె, మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ టౌన్/దేవరకద్ర/మూసాపేట, మే 13: మక్తల్ మాజీ ఎ మ్మెల్యే చిట్టెం రా మ్మోహన్‌రెడ్డితో పాటు పాలమూ రు పార్లమెంట్ అ భ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మా జీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మక్తల్ నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. అ దేవిధంగా పార్లమెంట్ ఎన్నికల ను పురస్కరించుకోని సోమవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంతోపాటు దేవరకద్ర, మూసాపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్థానిక నాయకులతో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, వెంకటేశ్, భాస్కర్‌రెడ్డి, పరమేశ్, చాల్మారెడ్డి, రాధాకృష్ణ ఉన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంతోపాటు అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్, చిన్నచింతకుంట మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ ఎంత శాతం పోలింగ్ అయ్యిందనే వివరాలను అధికారులతో తెలుసుకున్నారు.

దేవరకద్రలో వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మాగనూర్ మాడల్ పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

**మాగనూర్‌లో..**

మాగనూర్, మే 13: మండల కేంద్రంలోని మాడల్ పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ 76శాతం నమోదైందని అధికారులు తెలిపారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

మిడ్జిల్, మే 13: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతిచెందిన ఘటన మండలంలోని వస్పుల్ గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం.. సోమవారం సాయంత్రం రైతు బొడ్డు శ్రీశైలం(36) తన వ్యవసాయ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మోటర్‌కు సరఫరా అయ్యే వైర్లను సరిచేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వపరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఏజెంట్ల వాగ్వాదం

గండీడ్, మే 13: మండలంలోని చిన్నవార్వల్‌లో ఓ వ్యక్తి ఓటు వేస్తున్న సమయంలో అక్కడ ఉన్న ఏజెంట్ వెళ్లి చూశాడంటూ మరో ఏజెంట్ మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకున్నది. అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది, అధికారులు వారిని సముదాయించారు. దీంతో కాసేపు పోలింగ్ నిలిచిపోయి, తర్వాత యథావిధిగా కొనసాగింది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వెన్నాచేడ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

| SNo. | VEHICLE ID. | VEHICLE DESCRIPTION | MODEL |
|---|---|---|---|
| 1. | TS05UA-6394 | MAHINDRA BOLERO MAXI TRUCK PLUS | 2015 |
| 2. | TS21B-6763 | JOHN DEERE 5310 HARVESTER | 2018 |

పై వాహనములు తేదీ: 14-05-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: భూత్పూర్ ఆటో మాల్ యార్డ్, మహబూబ్‌నగర్
శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్
V. Megha Reddy. 9908136553 Ziauddin Mohd 9949237303

# ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం 7గంటల నుంచి బారులు దీరిన ఓటర్లు
- ఉత్సాహంగా ఓటుహక్కు వినియోగించుకున్న నూతన ఓటర్లు
- జిల్లాలోని పలు గ్రామాల్లో పోలింగ్ బహిష్కరణ

పాలమూరు, మే 13: మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో జమిస్తాపూర్, కోడూరు, అప్పాయపల్లి, ఓబులాయపల్లి, కోటకదిర, మాచన్‌పల్లి, రామచంద్రాపురం, మాచన్‌పల్లి, మాచన్‌పల్లితండా, వెంకటాపూర్, రేగడిగడ్డతండా, ధర్మాపూర్, చౌదర్‌పల్లి, బొక్కలోనిపల్లిలో సోమవారం ఉదయం నుంచే ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో పోలింగ్ 63.26 శాతం నమోదైందని అధికారులు తెలిపారు.

**హన్వాడ మండలంలో..**

హన్వాడ, మే 13: మండలంలో ఉదయం 7గంటలకు ఉపాధి హామీ కూలీలు ఓటు వేయడం కనిపించింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. హన్వాడ, వేపూర్, చిన్నదర్‌పల్లిలోని పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. పలువురు ఓటర్లతో మాట్లాడారు.

**జడ్చర్ల నియోజకవర్గంలో 76.7శాతం**

జడ్చర్ల, మే 13 : లోక్‌సభ ఎన్నికలు సోమవారం జడ్చర్ల నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిశాయి. సుమారు 76.7 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఊర్కొండ మండలం జగబోయిన్‌పల్లిలో 20మంది క్యూలైన్లలో ఉండడంతో సాయంత్రం 6:30గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.

**నవాబ్‌పేట మండలంలో..**

నవాబ్‌పేట, మే 13 : నవాబ్‌పేట మండలంలో పార్లమెంట్ ఎన్నికల్లో 80శాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ నాన్యనాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో అధికారులు వెంటనే కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు.

**కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 13 : కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని అన్ని గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ ఎలాంటి గొడవలు జరుగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు చిన్నచింతకుంట మండలంలో 75శాతం, కౌకుంట్ల మండలంలో 71.55 శాతం ఓట్లు పోలైనట్లు ఆయా మండలాల తాసీల్దార్లు తెలిపారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, మే 13 : మండల వ్యాప్తంగా 46 పోలింగ్ కేంద్రాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తాసీల్దార్ రాజు తెలిపారు. సోమవారం మండలంలోని పోతులమడుగులోని 18, 19 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు శివాంగ్‌గ్యాచ్ భూటియా పరిశీలించారు. మండలంలో మొత్తం 78.48శాతం పోలింగ్ జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

**మూసాపేట, దేవరకద్ర మండలాల్లో..**

మూసాపేట/దేవరకద్ర, మే 13 : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికలు సజావుగా జరిగాయి. అడ్డాకుల, మూసాపేట, దేవరకద్ర మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు, మూసాపేట ఎస్సై సుజాత ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేస్తూ భారీ బందోబస్తు నిర్వహించారు. రాచాల గ్రామంలో 51వ పోలింగ్ కేంద్రంలో ఉదయం మాక్ పోలింగ్‌లో ఈవీఎం గంట సమయంపాటు మొరాయించింది. జానంపేటలో 73 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతుండగా మధ్యాహ్నం 1:30 గంటలకు ఈవీఎం మీషన్ మొరాయించింది. 2:10గంటల వరకు చూసి, మరో ఈవీఎం మీషన్ ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా గ్రామాల్లో పోలింగ్ అంతా ప్రశాంతంగా జరిగింది.

**అమెరికా నుంచి వచ్చి ఓటేశారు!**

మరికల్, మే 13: తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు మండలంలోని అప్పంపల్లికి చెందిన అర్చన, హర్షవర్ధన్‌రెడి అమెరికా నుంచి వచ్చారు. ఓటు వేసి తమ బాధ్యతను నెరవేర్చారు. పలువురికి ఆదర్శంగా నిలిచారు.

**మిడ్జిల్‌లో..**

మిడ్జిల్, మే 13: మండల కేంద్రంతో పాటు బోయిన్‌పల్లి, వేముల, చిల్వేర్, వల్లభురావుపల్లి , వాడ్యాల్ ఆయా గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 31పోలింగ్ కేంద్రాల్లో 79శాతం పోలింగ్ నమోదైందని తాసీల్దార్ రాజు నాయక్ తెలిపారు.

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి

**ధన్వాడ మండలంలో..**

ధన్వాడ, మే 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి డీ.కే అరుణ, రతంగ్‌పాండురెడ్డి పరిశీలించారు.

**కోస్గిలో 71.56 శాతం**

కోస్గి, మే 13 : మండలంలోని మీర్జాపూర్‌లో బీఆర్ఎస్ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తన సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోస్గిలోని పోలింగ్ కేంద్రాన్ని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ పరిశీలించారు. మండలంలో మొత్తం 71.56 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.

**ఊట్కూర్ మండలంలో..**

ఊట్కూర్, మే13 : మండలంలోని పులిమామిడి గ్రామంలోని 7వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించగా ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ నిలిచిపోయిందని తెలియడంతో జిల్లా కేంద్రం నుంచి ఎస్పీ యోగేశ్‌గౌతమ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా తెలుసుకుని మరో ఈవీఎంను ఏర్పాటు చేయించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్ గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

**కృష్ణ మండలంలో 69.05 శాతం**

కృష్ణ, మే 13 : మండలంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ 69.05 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కున్సి గ్రామంలో అరగంట పాటు ఈవీఎం మొరాయించింది. అధికారులు టెక్నికల్ అధికారులను సంప్రదించి వారు సరిచేసి సమస్యను పరిష్కరించారు.

**నారాయణపేటలో 68.71 శాతం**

నారాయణపేట, మే 13: పేట జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి జిల్లా ఎన్నికల అధికారి శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్ గౌతమ్, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ గరిమా నరుల పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా 9గంటల వరకు పేట నియోజకవర్గం పరిధిలో 9.4శాతం, మఖ్తల్ నియోజకవర్గం పరిధిలో 8.07శాతం పోలింగ్ నమోదైంది. 11గంటల వరకు పేట నియోజకవర్గం పరిధిలో 24.32శాతం, మఖ్తల్ నియోజకవర్గం పరిధిలో 25.11శాతం, ఒంటిగంట వరకు పేట 45.25శాతం, మఖ్తల్ 43.78శాతం, అలాగే 3గంటల వరకు పేట 54.99శాతం, మఖ్తల్ 59.43శాతం, 5గంటల వరకు పేట నియోజకవర్గ పరిధిలో 66.76శాతం, మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో 67.61శాతం పోలింగ్ నమోదైంది. కోయిలకొండ మండలం శేరివెంకటాపూర్‌లో పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, స్వాతిరెడ్డి దంపతులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ శ్రీహర్ష పట్టణంలోని ప్రభుత్వ(గ్రౌండ్) ఉన్నత పాఠశాలలో, పట్టణంలోని బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్పీ యోగేశ్ గౌతమ్, శశికిరణ్ దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా పట్టణంలోని 142, 143, 144 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈవీఎం బాక్స్‌లను పాలమూరు యూనివర్సిటీలో డిపాజిట్ చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.

**పారదర్శకంగా..**

మహబూబ్‌నగర్ అర్బన్, మే 13 : పార్లమెంట్ ఎన్నికలు మహబూబ్‌నగర్ జిల్లాలో పారదర్శకంగా జరుగుతున్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్ అన్నారు. సోమవారం ఎన్నికల సందర్భంగా పట్టణంలోని కలెక్టర్ బంగ్లా చౌరస్తాలోని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భవనంలోని పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లకు పోలింగ్ అధికారులు ప్రత్యేక వసతులు కల్పించారు. ఎండ తీవ్రతను కాపాడేందుకు టెంట్లు, వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్రలో 73.05 శాతం పోలింగ్**

మూసాపేట, మే 13 : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 73.05 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 2,39,745 ఓట్లకు గానూ మొత్తం 1,75,134 ఓట్లు పోలైనట్లు పోలింగ్ కాగా 73.05 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## పార్లమెంట్‌లో గళం విప్పేది బీఆర్ఎస్సే..

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 13 : పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించేది బీఆర్ఎస్సే అని, ప్రజలు గులాబీ పార్టీకే ఓటు వేస్తారని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పద్మాలయ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఓటర్లు చాలా తెలివైనవారని, రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించిన పార్టీకి, నాయకులకే ఓటేస్తారన్నారు. 2014 కంటే ముందు తెలంగాణ ఎలా ఉండేది.. పదేండ్ల కేసీఆర్ పరిపాలన ఎలావుంది.. ఇప్పుడున్న కాంగ్రెస్ పాలన ఎలా ఉందనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు. నాడు పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జై తెలంగాణ నినాదాన్ని వినిపించామని, ఇప్పు డు నిధుల కోసం మరోమారు బీఆర్ఎస్ ఎంపీలు జై తెలంగాణ నినాదాలతో పార్లమెంట్‌లో అడుగుపెట్టడం ఖాయమన్నారు.

హన్వాడ : ఓటర్లతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

నారాయణపేట కలెక్టర్ శ్రీహర్షకు సిరా వేస్తున్న అధికారి

భూత్పూర్ : ఓటరుతో శివాంగ్ గ్యాచో భూటియా

జడ్చర్ల : కోడ్గల్ పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు

మూసాపేట : నిజాలాపూర్‌లో బారులు తీరిన మహిళలు

పాలమూరు : అప్పాయిపల్లిలో..

నారాయణపేటరూరల్ : అప్పక్‌పల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

మరికల్ : మద్వార్‌లో క్యూలో నిలిచిన ఓటర్లు

బోయపల్లిలో క్యూలో నిలిచిన మహిళలు..

పాలమూరులో ఈవీఎంలకు సీల్ వేస్తున్న సిబ్బంది

సిరా గుర్తు చూపిస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్, యువతి

నారాయణపేటలో క్యూలో నిలిచిన ఓటర్లు

నవాబ్‌పేట : యన్మన్‌గండ్లలో..

మిడ్జిల్ : ఓటర్లకు కుర్చీలు వేసిన సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794